# ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**● బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి**

వలిగొండ, నవంబర్ 25 : ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. శనివారం వలిగొండలో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి గడపగడపకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. రాష్ట్రంలో సబండ వర్గాల అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారన్నారు. అదేవిధంగా మండలంలోని నాతాళ్లగూడెం, మాందాపురం, సాయిరెడ్డిగూడెంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సోలిపురం సాగర్‌రెడ్డి, ఎంపీటీసీలు పల్సం రమేశ్, మోటె నర్సింహ, శ్రీరాముల నాగరాజు, మామిండ్ల రత్నయ్య, పల్సం రాజు, కొండూరి వెంకటేశం, ఉద్దగిరి భాస్కర్, కౌకుంట్ల సోమిరెడ్డి, అయిటిపాముల ప్రభాకర్, సత్యనారాయణ, రవి, సోమనబోయిన సతీశ్, బెలిదె శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు.

భువనగిరి అర్బన్, నవంబర్ 25 : బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్‌ఎస్ శ్రేణులు పట్టణంలోని 21, 24, 35 వార్డుల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సాధు ఉమామహేశ్వర్, రత్నపురం పద్మ, సురేశ్, శంకరయ్య, రహీం, సరేశ్‌చంద్ పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు బుయ్య కిశోర్‌గౌడ్, నాయకులు మన్నె బాల్‌రాజు, సోము రమేశ్, కడెం కృష్ణ, నంద హరీశ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

భువరగిరి సిటీ : పట్టణంలోని గాంధీనగర్, తారకరామనగర్, ప్రగతినగర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్ గోమారి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు రాచమల్ల రమేశ్, మాజీ కౌన్సిలర్ తాడూరి భిక్షపతి, సీనియర్ నాయకులు డొప్ప వెంకటేశ్, సంతోష్, శంకరయ్య, రాజు, నాగులు, గణేశ్, బాల్‌రాజు, మహిళలు రచ్చ అనిత, రోజారెడ్డి, కళావతి, నాయిని శ్రీనివాస్, గుండగోని నరసింహ, మధు, ఏలూరు భిక్షపతి, సదానందు, లింగం, భరత్, చారి, నాయకులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని కేర్చిపల్లిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మద్దెల మంజుల, బీఆర్‌ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



వలిగొండలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి



వలిగొండ : నాతాళ్లగూడెంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సతీమణి పైళ్ల వనితారెడ్డి



వలిగొండ : కేర్చిపల్లిలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కుమార్తె మన్వితారెడ్డి



భువనగిరి అర్బన్ : 24వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు



బీబీనగర్ : కొండమడుగులో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి



బీబీనగర్ : జమీలాపేట్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భువనగిరి కలెక్టరేట్ : ముస్యాలపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు



బీబీనగర్ : రాఘవాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భువనగిరి సిటీ : తారకరామనగర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



భువనగిరి సిటీ : ప్రగతినగర్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ మహిళా నాయకులు



భూదాన్ పోచంపల్లి : ముక్తాపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్లు కృష్ణ, మంజులావేణుగోపాల్‌రెడ్డి

## ఈవీఎం యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలి

**● కలెక్టర్ హనుమంతు కే జెండగే**



శిక్షణలో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే జెండగే

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 25 : ఈవీఎం యంత్రాల పనితీరుపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే పోలింగ్ అధికారులకు సూచించారు. శనివారం భువనగిరి నియోజకవర్గానికి సంబంధించి వెన్నెల ఇంజినీరింగ్ కళాశాల, ఆలేరు నియోజకవర్గానికి సంబంధించి రాయగిరిలోని విద్యాజ్యోతి హైస్కూలులో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 29న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చెక్ లిస్టు ప్రకారం మెటీరియల్ తీసుకోవాలని సూచించారు. 30న ఉదయమే పోలింగ్‌కు 90 నిమిషాల ముందు ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించి అనంతరం అసలు పోలింగ్‌కు సిద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో భువనగిరి రిటర్నింగ్ అధికారి పి.అమరేందర్, డీఈఓ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## స్కూల్ అసిస్టెంట్ సస్పెన్షన్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 25 : ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన స్కూల్ అసిస్టెంట్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. బీబీనగర్ మండలం వెంకిర్యాల జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ అసిస్టెంట్ జి.గాయత్రి రాయగిరిలోని విద్యాజ్యోతి హైస్కూలులో జరుగుతున్న శిక్షణా కార్యక్రమానికి ఉదయం 9 గంటలకు రావాల్సి ఉండగా.. 2 గంటలు ఆలస్యంగా హాజరయ్యారు. ఆలస్యానికి కారణాలు అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆమెను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ డీఈఓ నారాయణరెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్ వ్యవధిలో ఆమె హెడ్‌క్వార్టర్స్ దాటి వెళ్లరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



కార్యకర్తలను బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీటీసీ పుష్పలతామల్లారెడ్డి

## బీఆర్‌ఎస్‌లో చేరికలు

భూదాన్‌పోచంపల్లి, నవంబర్ 25 : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 మంది యువకులు జడ్పీటీసీ కోట పుష్పలతామల్లారెడ్డి సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు రావుల లావణ్యాశ్రీనివాస్ పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని గుర్రాలదండి గ్రామానికి చెందిన 15 మంది యువకులు రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంగూరి శ్రీనివాస్, నాయకులు కాటేపల్లి నాగేశ్ పాల్గొన్నారు.

## 736.05లీటర్ల మద్యం సీజ్

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 25 : ఎన్నికల విధుల్లో భాగంగా అక్రమంగా తరలిస్తున్న 736.05 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసినట్లు ఎక్సైజ్ ప్రొహిబీషనరీ టాస్క్‌ఫోర్స్ సీఐ రాధాకృష్ణ తెలిపారు. శనివారం పట్టణంలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా రెండు అశోక్ లేలాండ్ వాహనాల్లో 736.05లీటర్ల మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నారు. ముగ్గురిపై కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు. దాడుల్లో సీఐ నాగిరెడ్డి, ఎస్ఐలు నాగరాజు, వివేక్, సాయికిరణ్‌రెడ్డి ఉన్నారు. మద్యం తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్ అభినందించారు.


**PUBLIC NOTICE**

The general public are hereby informed that my client, Smt. Gaddam Yadamma, W/o Sri G.Kumar, aged about 44 years, Occ: Housewife, R/o H.No.3-9-31/4, Ashok Nagar, Mallapur VTC , Medchal-Malkajgiri District has purchased Open Plot Bearing No.52(Residential zone) in Sy.no.518 admeasuring area 166.0 Sq.Yards or 138.79 Sq.Meters situated at Vadaigudem , Rayagiri Village Bhuvanagiri Mandal, Yadadri-Bhuvanagiri (old Nalgonda) District through Sale Deed bearing document No.1299 of 2009, dt.31-03-2009, registered at S.R.O. Bhuvanagiri from Sri N.Jayaraju S/o Chinnaiah , aged about 35 years, Occ: Business, R/o H.No : 5-2-456, R.P Road, Sec-bad, Rep. by his A.S.G.P.A. Holder (vide registered A.S.G.P.A. No.6382 of 2008, registered at S.R.O. Bhuvanagiri, Yadad ri-Bhuvanagiri. Dist T.Devadanam S/o Mallaiah, aged about 32 years, Occ: Business, R/o Plot no. 64, Ashok Nagar, Near N.F.C, Medchal-Malkajgiri dist. My client lost her above original sale deed document bearing No.1299 of 2009, dt.31-03-2009, registered at S.R.O. Bhuvanagiri and other documents, while she was travelling from hyderabad to Vadaigudem, Bhuvanagiri rural in T.S.R.T.C. Bus on 15-11-2023. The general public are hereby requested that if any person may trace the above said original deed document bearing No.1299 of 2009, dt. 31.03.2009, registered at S.R.O. Bhuvanagiri in anywhere and the same may be handed over to my client. If any person may misuse the above said original sale deed in any manner, my client shall not be responsible for the same and my client shall take appropriate legal steps against the said persons as per law.

Sd/- **R.Thirupathi,** Advocate
H.No. 1-9-259/1, 1st Floor, Opp Govt. School Near Kushaiguda, Bus Stop, ECIl, Hyderabad-500062